# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు


-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 264 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | నవంబర్ | 3-11-2024 | వెల : .రూ. 5.00


## దేశవ్యాప్తంగా

# కులగణన జరగాల్సిందే



- కాంగ్రెస్ దీనికి కట్టుబడి ఉంది
- కులగణనపై సలహాలు, సూచనలు తీసుకుంటం
- సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్
- కులగణన కార్యక్రమం కోసం 5న రాహుల్ రాక
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్

నవంబర్ 02 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్,

దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నది తమ పార్టీ నిర్ణయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. నవంబర్ 5న బోయినపల్లిలోని మహాత్మా గాంధీ ఐడియాలాజీ సెంటర్‌లో కులగణనపై సలహాలు, సూచనల కోసం నిర్వహించే కార్యక్రమంలో కాంగ్రెస్?అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్?ఖర్గే పాల్గొంటారని పేర్కొన్నారు. కులగణన ప్రక్రియకు సంబంధించిన వివరాలు

-మిగతా 2లో



## ప్రచారం కోసమే తెలంగాణ సీఎం మార్పు

- సంక్రాంతి ముందు సర్పం ఎన్నికల నిర్వహణ
- ఇందిరమ్మ ఇళ్ల కోసం అడుగులు వేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్,

తెలంగాణలో సీఎం మార్పుపై బిజెఎల్‌పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్, ఇటు మంత్రులు భగ్గుమన్నారు. ఈ ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా స్పందించారు. శనివారం

-మిగతా 2లో



## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

- తెల్లారితే బూట్ల చప్పళ్లతో తెల్లారుతున్న తెలంగాణ
- ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,

కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా

-మిగతా 2 లో



## ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

- ప్రశ్నిస్తే కేసులు పెట్టీ బెదిరిస్తారా
- శ్రీనివాస్ గౌడ్ తదితరులపై కేసులు దారుణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

నవంబర్ 02 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్,

ప్రజాపాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం

-మిగతా 2లో



# మీకంటే మేమే బెటర్

మోదీకి రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్



- బీజేపీ రాష్ట్రాల్లో చీకట్లు..మా రాష్ట్రంలో వెలుగులు
- 11 నెలల్లోనే సంక్షమం, అభివృద్ధి పరుగులు
- 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం
- 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు
- బీఆర్ఎస్ దుష్పరిపాలనకు చరమగీతం పాడాం
- పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం
- ప్రధాని మోడీ విమర్శలకు ఎక్స్ వేదికగా రేవంత్ ఘాటు సమాధానం

నవంబర్ 02 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్,

కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ

-మిగతా 2లో



## కులగణనకు భారీగా కసరత్తు

- సమగ్ర వివరాలు సేకరణ దిశగా అడుగులు
- ప్రజలు సహకరిస్తే సజావుగా సర్వే

హైదరాబాద్,

నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బిసి కులగణన సర్వే ఈనెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించనున్నారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను

-మిగతా 2లో



## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

- కీలక బిల్లులకు ఆమోదించే అవకాశం

న్యూఢిల్లీ,

పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్'

## అధికారం అడ్డం పెట్టుకుని అక్రమాలు

- రాజభోగాల కోసం ప్యాలెస్‌ల నిర్మాణం
- పర్యావరణ విధ్వంసంతో రుషికొండలో ప్యాలెస్‌లు
- భోగ విలాసాల కోసం ప్రజాధనం దుర్వినియోగం
- జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు

నవంబర్ 02 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) విశాఖపట్టణం,

రుషికొండ నిర్మాణాలు చూస్తే గుండె చెదిరే నిజాలు వెలుగు చూస్తున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం అడ్డు పెట్టుకొని చేసే తప్పులకు ఇదో కేస్ స్టడీ అంటూ మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటివి సాధ్యమా అనిపించిందని..

-మిగతా 2 లో



# మీకంటే మేమే బెటర్

(మొదటి తరువాయి)

మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్దిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, జవ స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

# అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

(మొదటి తరువాయి)

మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో క్లళెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అధికారం అడ్డం పెట్టుకుని అక్రమాలు

(మొదటి తరువాయి)

కలలో కూడా ఊహించలేమన్నారు. ఇటువంటి నేరాలు చెయ్యాలంటే చాలా తెగించాలి.. ఒక వ్యక్తి విలాసాల కోసం ఇంత దారుణమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చాలా దేశాలు తిరిగానని, పాలకులను చూశాను కానీ ఒక సీఎం విలాసం కోసం పర్యావరణ విధ్వంసం చేసి ప్యాలెస్ నిర్మించుకోవడం చేయలేదన్నారు.

ఒక ముఖ్యమంత్రి విలాసం కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకోవడం ఎక్కడా చూడలేదని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం హయాంలో రుషికొండపై నిర్మించిన భవనాలను మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎవరూ కలలో కూడా ఊహించనిది జరిగింది. ఒక వ్యక్తి విలాస వంతమైన జీవితం కోసం ఏవిధంగా కార్యక్రమాలు చేస్తాడనేది ఇక్కడి భవనాలు చూశాకే తెలిసింది. గుండె చెదిరిపోయే నిజాలు బయటకు వస్తున్నాయి. గతంలో.. మీడియా, ఇతరులు ఎంత ప్రయత్నించినా రుషికొండపై ఏం చేస్తున్నారో తెలియకుండా చేశారు. ఎన్జీటీ, హైకోర్టు, కేంద్ర ప్రభుత్వాన్ని మభ్యపెట్టారు. ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఏ విధంగా చేయగలరో అనే దానికి ఇక్కడి పరిస్థితి ఒక ఉదాహరణ. నేను, నా మిత్రుడు పవన్ కల్యాణ్ కూడా ఇక్కడకు రావాలని ప్రయత్నించాం. ఎవరినీ రానీయకుండా చేశారు. ఇవాళ ఇక్కడ ఏం జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.. ఆ అధికారం ప్రజలే మాకు ఇచ్చారు. రుషికొండ బీచ్.. విశాఖలోనే అత్యంత అందమైన ప్రాంతం. భవనాల్లో ఎక్కడ కూర్చున్నా సముద్రం వ్యూ కనిపించేలా కట్టారు. పూర్వం రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదని చంద్రబాబు అన్నారు. ఒక వ్యక్తి తన స్వార్థం కోసం ఇలాంటి పనులు చేశారు. ఇలాంటి విలాసవంతమైన భవనాలు నిర్మిస్తున్నారని ఊహించలేం. ప్రజాధనంతో ఇలాంటి భవనాలు కట్టుకోవడం దారుణం. ఈ భవనాలు చూసి ఆశ్చర్యం, ఉద్వేగం కలిగింది. బాత్ టబ్ కోసం రూ.36లక్షలు ఖర్చు చేశారు. ఫ్యాన్సీ ఫ్యాన్లు పెట్టారు. ఇలాంటి షాండ్లియర్లు కూడా నేనెక్కడా చూడలేదు. భవనాలకు మార్బుల్స్ విదేశాల నుంచి తీసుకొచ్చారు. చాలా దేశాలు తిరిగా.. ఎంతో మంది నేతలను చూశాను కానీ, ఎవరూ ఇలాంటి ప్యాలెస్‌లు కట్టుకోలేదు. దిల్లీ పెద్దలు కూడా విశాఖలోని నేవీ గెస్ట్‌హౌస్‌లోనే ఉన్నారు. పర్యాటకశాఖ కోసమే నిర్మించామని అనేకసార్లు చెప్పారు. పేదలను ఆదుకుంటామనేవారు ఇలాంటివి కట్టుకుంటారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ.400 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఈ నిధులు ఖర్చు పెడితే రోడ్లపై గుంతలు పూడ్చటం పూర్తయ్యేది. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో పనికివస్తారా? ప్రజలు ఆలోచించాలి. ఈ భవనాలు అందరికీ చూపిస్తాం. వీటిని దేనికి వాడుకోవాలో నాకు అర్థం కావడం లేదు. ఇక్కడ క్యాంప్ ఆఫీస్ కట్టడం ఏమిటో అర్థం కాలేదు. ప్రజలంటే ఎంతో కొంత భయం ఉంటే సమాధానం చెప్పాలి. ప్రజాధనం దోచుకుని గతంలో ఊరికొక ప్యాలెస్ కట్టుకున్నారు. అధికారంలో శాశ్వతంగా ఉంటాననే భ్రమలతో ఇలాంటివి కట్టారు. విశాఖ ప్రజలను మోసం చేసేందుకు ఇలాంటి తప్పుడు పనులు చేశారు' అని చంద్రబాబు విమర్శించారు. నిర్మాణ వ్యయం బిల్లులు అన్నీ ప్రజల ముందు పెడతామన్నారు. టబ్ కోసం 36లక్షలు, కమోడ్ కోసం 12లక్షలు ఖర్చు చేశారని చెప్పారు.

# కులగణనకు భారీగా కసరత్తు

(మొదటి తరువాయి)

ప్రభుత్వం నియమించింది. ఇక గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు సైతం ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులను కూడా ఈ సర్వేకు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల వేళలు అయిపోయిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు ప్రతిరోజు 5 నుంచి 7 ఇళ్లను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్యుమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే సర్వే జరిగే ప్రతి గ్రామంలో ముందుగా డప్పు చాటింపు వేయించాలని, సర్వే నిర్వహించే సమయంలో కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో తిరిగి తనిఖీలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబద్ పరిధిలో 21 వేల మంది ఎన్యుమరేటర్‌లను ప్రభుత్వం వినియోగించుకుంటుంది. రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కూడా స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కులగణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కులగణన బృహత్తర కార్యక్రమమని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉందో తెలియదని అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో ఆ దేవుడికే తెలుసునన్నారు. అయితే ఆనాటి వివరాలు తెలియవని అంటే సరిపోదు. అవి ఏమయ్యాయో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. సర్వేలో కేవలం బిసి జనాభా గురించి కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అన్ని వివరాలు సేకరిస్తే మంచిది. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయి. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి. 80వేల నుంచి 90వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారు. ఎవరూ దీన్ని రాజకీయం చేయొద్దు. అపోహలు, ఆటంకాలు సృష్టించడం మంచిది కాదని నిరంజన్ అన్నారు. సర్వేకు వచ్చే సిబ్బందికి సమగ్రమైన వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కులగణన అనేది ఎక్స్ రే మాత్రమే కాదని.. హెల్త్ చెకప్ లాంటిందని కూడా సీఎం రేవంత్ అభివర్ణించారు.

# ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

(మొదటి తరువాయి)

చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్లు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

# ప్రచారం కోసమే తెలంగాణ సీఎం మార్పు

(మొదటి తరువాయి)

మీడియాతో మంత్రి మాట్లాడుతూ... కేవలం ప్రచారం కోసం ఇలాంటి వ్యాఖ్యాలు చేస్తున్నారని కొట్టి పారేశారు. సంక్రాంతి పండగ ముందు సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి త్వరగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇకపోతే తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏమైనా చిన్న చిన్నవి ఉంటే అవి టీ కప్పులో తుఫాను మాత్రమే అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మంత్రి ఇంకా మాట్లాడుతూ.. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తామన్నారు. గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తామని.. నాలుగు విడతల్లో 5 లక్షలు పేమెంట్ చేస్తామన్నారు. ఫౌండేషన్ లెవల్‌కు లక్ష, లెంటల్ లెవల్‌కు 1.25 లక్షలు, స్లాబ్ లెవల్‌కు 1.75 లక్షలు, పూర్తి అయ్యాక లక్ష చెల్లిస్తామన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసి నిర్మాణం మొదలు పెట్టిన ఇండ్లకు కూడా సహాయం చేస్తామన్నారు. ఈ నెల 20లోపు ఇందిరమ్మ కమిటీలు లబ్దిదారుల జాబితాను పంపిస్తాయన్నారు. నెలాఖరుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి అవుతుందని వెల్లడించారు.

# దేశవ్యాప్తంగా కులగణన జరగాల్సిందే

(మొదటి తరువాయి)

తెలుసుకుంటారని చెప్పారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల నమ్మకానికి అనుగుణంగా మేం ప్రజా పాలన అందిస్తున్నం. బీజేపీలో మహేశ్వర్ రెడ్డికి గౌరవం లేదు. ఆయనకు అక్కడ కనీసం సీటు కూడా లేదు. కిషన్ రెడ్డికి, మహేశ్వర్ రెడ్డికి పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటుందని అంటారు. పక్క పార్టీల గురించి మేం మాట్లాడం. కాంగ్రెస్ లో ఉన్న ప్రజాస్వామ్యం.. స్వేచ్ఛ వేరే పార్టీలో ఉండదు. ప్రధాని మోదీ ఇస్తానన్న సంక్షేమ పథకాలు.. ఉద్యోగాలు ఏవి..? సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్. పీసీసీ తరుపున అన్ని పార్టీలను పిలిచి ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించి సలహాలు తీసుకుంటాం. కుల గణన సర్వే ఎక్కడ బ్రేక్ లేకుండా జరగాలి అనేదే ప్రభుత్వం ఆలోచన. కేసీఆర్ కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదఅని ప్రశ్నించారు.

## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

పతిపాదనపై ఈ శీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్ సవరణ బిల్లు.. ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. 'వన్ నేషన్ –వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి.దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించు కోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా... ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.

# వాళ్లకు పట్టదు వీళ్లకు గిట్టదు

**-ఇల్లందులోని శివాలయం అభివృద్ధి చెందేది ఎన్నడు?**
**సీఎం- స్పందించాలి**

**ఇల్లందు/ కొత్తగూడెం భద్రాద్రి జిల్లా, నవంబర్ 2( నీలగిరి ఎక్స్ ప్రెస్):** స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని ఇల్లందులోని శివాలయం అభివృద్ధికి చొరవ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. దీనికి సంబంధించి దేవదాయ శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నారు. దుస్థితి నానాటికీ తీసికట్టుగా ఇప్పుడు భక్తుల మధ్యలో ఇది ప్రకంపనలు ఈ ఆలయానికి పాలకవర్గానికి చైర్మన్గా ఉన్న పట్టాభి ఆలయ అభివృద్ధిపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు ఈ పరిణామాల నేపథ్యంలోనే దేవదాయ శాఖ దృక్యం చేసుకొని లోతుగా దర్యాప్తు జరపాలని, పాలకవర్గాన్ని సమూలంగా మార్చి ఇల్లందులోని శివాలయం అభివృద్ధికి దోహదపడాలని పలువురు వాస్తవానికి మాదారం స్టిల్ ప్లాంట్కు కు ఇచ్చిన దానిలో దేవుని మాన్యం 100ఎకరాలకు గాను నష్ట పరిహారం ఎక్కడ ? అనేది సందేహాస్పదంగా మారింది.ఆ డబ్బులు దేవదాయ శాఖ కు వెళ్లిందా లేదా పర్స శాఖకు వెళ్లిందా అనే సందేహాలు ఉన్నాయని అభిప్రాయం సర్వత్రా నెలకొన్నది. 630ఎకరాల దేవుని మాన్యం ద్వారా ప్రతి సంవత్సరం వస్తున్న ఎకరానికి 1000రూపాయల కౌలు దేవదాయ శాఖ అకౌంట్లో వెళ్లిందా లేకపోతే అదికూడా సొంత అకౌంట్ లోకి పోయిందా అంటున్నారు. లేక అమ్మ వారి దేవాలయ ప్రాంగణంలో జాతర నిర్వహణ ద్వారా ప్రతి ఏటా వచ్చే 1కోటి 36లక్షలు ఎక్కడ?ఎక్కడ చూసిన ఒక అవకతవకలు మరియు వారి లీలలు ఎన్ని రాసిన అంటూ ఉండదు అనడం సందర్భోచితం.

**గిరిజన చట్టాలకు ఎగనామం**

ఒకటా రెండా ఎన్ని గిరిజన చట్టాలు ఉన్నా వారికి చుట్టాలే అంటున్నారు. మొత్తం సమాజాన్ని,చట్టాలను తప్పు దోవ పట్టిస్తూ అవినీతితో రాజ్యమేలుతు కోట్లకు పడగెత్తారు అంటున్నారు.కోటమైసమ్మ అమ్మ వారి దేవాలయాన్ని అభివృద్ధి కాకుండా అడ్డు కట్ట వేశారు. అభివృద్ధి ఎందుకు చెయ్యడం లేదని సందేహం రావచ్చు. అమ్మ వారి ఆలయం బాగా అభివృద్ధి అయితే మొత్తం లావా దేవీలు పూర్తి ప్రభుత్వ అధీనంలోనికి వెళ్ళిపోతాయానే భయం ఉంది అనే ప్రచారం నెలకొంది. ఆలయ చైర్మన్ పదవి పర్స వారి నుంచి విముక్తి చేసి భక్తులకు ఆలయానికి న్యాయం చేయాలని డిమాండ్ బాగా ఉంది. రాజ్యాంగ పరంగా ప్రతి ప్రభుత్వం మార్పు చెందినప్పుడు చైర్మన్ను మారుస్తారు .కాబట్టి,పట్టాభి వారు అనుకున్నది సాగదు కాబట్టి,అమ్మ వారి దేవాలయ పరిధిలో ఉన్న భూమి 548 సర్వే నెంబర్ పై ప్రభుత్వం పూర్తి ప్రక్షాళన చేస్తుంది కాబట్టి యదా రాజా తదా ప్రజా అన్నట్టుగా పరిస్థితులు ఉన్నాయి. వారి పూర్తి అవినీతి భాగోతం బట్టబయలు అవుతుంది అనే సందేహాలు లేకపోలేదు.కాబట్టి ట్రస్ట్ పై పూర్తి నివేదిక ఇవ్వాల్సి వస్తుంది. కాబట్టి,ట్రస్ట్ ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం వివరాలు తెలియజేయాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి, ట్రస్ట్ అధీనంలో అక్రమంగా పెట్టుకున్న భూములను ప్రభుత్వపరం చెయ్యాల్సి ఉంటుంది. ఫలితంగా గిరిజన చట్టం 1/70యాక్ట్ అమలు ఉన్న ప్రాంతంలో ఉన్నత వర్గానికి చెందిన పర్స వారి లూటి నడవదు. ఈ పరిణామాల నేపద్యంలో అమ్మ వారి గుడి వెనకాల సంపాదన చేసుకున్న గుట్ట భాగోతం బయటకు వస్తుంది.ఇన్నాళు ్లగా ప్రభుత్వాన్ని అక్కదో పట్టించినందుకు, చట్టాన్ని తప్పు దారి పట్టించినందుకు అవసరం అయితే శిక్షలు అనుభవించాల్సిన పరిస్థితి వస్తుంది. కాబట్టి ఇలాంటి ఒకటా రెండా చెప్పుకుంటూ పోతే చేంతాడంతా, విప్పు కుంటూ పోతే విప్పలేని కఠిన చిక్కుముల్లంతా ఎన్నో కారణాలు ఉన్నాయి. అందుకే సదరు నేత చైర్మన్ గా ఉన్నటువంటి ఏ దేవాలయం అభివృద్ధికి నోచుకోలేదు అనే అపార్టు ఉంది.

**-అస్సలు అన్ని అవకతవకలకు పాల్పడి కూడ చట్టం నుండి ఎలా తప్పించుకున్నారు**

ఇలాంటి ఎన్ని అక్రమాలు, అన్యాయాలు చేస్తున్నా , వారికి జోలికి ఎవరు ఎందుకు వెళ్లడం లేదు. వారి అన్యాయాలు బయటకు ఎందుకు రావడం లేదంటే మొదట ఆయన చేసే పని ఏ పార్టీ అధికారంలో ఉంటె వారికి అనుకూలంగా ఉంటారు. ఏ పార్టీ ఎమ్మెల్యే ఆ నియోజకవర్గంలో ఉంటె ఆ ఎమ్మెల్యే తో సాన్నిహిత్యం కొనసాగిస్తారు. ఏ వానకు ఆ గొడుగు అన్నట్టు ఏ పార్టీ అధికారంలోనికి వస్తే వారి చెంతకు చేరిపోతారు. ఇక అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తి, శక్తి పై ఎవరు మాత్రం ఎదురు నిలబడగలరు. ఏండోమెంట్ అధికారులు ఉన్నా కానీ నామ మాత్రమె .ఎందుకంటే వారు చెంతనుండగా మనకెలా చింత అన్నట్టు వారికి వారు చెప్పినట్టు లెక్క పత్రాలు చూపిస్తే కొంత గొప్ప .వారి పై కూడ రామయ్య వారు కనికరం చూపించి కొంత ఆర్థిక పరంగా మరియు వారి ఉద్యోగ విషయాల్లో ప్రమోషన్స్ లాంటివి అప్పనంగా దొరుకుతాయాని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**స్థానిక ప్రజల మనోగతం**

ఇక స్థానిక ప్రజల ఎలా భరిస్తున్నారు అంటే స్థానిక గ్రామ పంచాయతీనే తన అధీనంలో పెట్టుకుని తన రాజ్యాన్ని విస్తరస్తున్న పరిస్థితి ఉంది..స్థానికదాదాపు మూడు నాలుగు గ్రామ పంచాయతీలు అన్ని గిరిజన పంచాయతీలే వారి అమాయకత్వంమె దొర వారికి ఆయుధం .గ్రామాల్లో కొంతమందిని తన అనుచరులుగా పెట్టుకొని , వారికి కొన్ని తాయిలాలు ఇస్తూ అలా తనకు వ్యతిరేకంగా ఎవరైనా ఇబ్బంది కలిగే సృష్టించే ప్రయత్నం చేస్తే అయనకు ఉన్నా అనుచరులను ప్రయోగం చేస్తాడు. ఆయన లేకపోతే దేవాలయం లేదు దేవుడు లేడు అన్నట్టు వారితో ప్రకటనలు ఇప్పించడం మరొక వింత.

**సీఎం చొరవ చూపాలి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆలయాల అభివృద్ధికి దృష్టి పెట్టాలని డిమాండ్ ప్రజల నుంచి వస్తున్నది. తక్షణమే ఇల్లందుపరలోనే ఉన్న దేవాలయాల అన్నిటిపై ఫొటోస్ పెట్టి తక్షణ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఆలయాల ప్రక్షాళనకు తెరలేపి విచారణ జరిపి అభివృద్ధికి సహకరించాలని, విచారణకు ముఖ్యమంత్రి ఆదేశించి భక్తుల మనోభావాలకు విలువ ఇవ్వాలని కోరుతున్నారు.

# గురుకులాల్లో విద్యార్థులు ఘనమైన విజయాలు సాధించారు

**-పూర్వ విద్యార్థులు అందరూ కలిసి వేడుకలు నిర్వహించడం శుభ పరిణామం**
**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.జిల్లేల చిన్నారెడ్డి**




**వనపర్తి నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీ గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు జీవితంలో స్థిరపడి ఘనమైన విజయాలు సాధించారని, అత్యున్నతమైన స్థానాల్లో ఉన్నారని వారికి ఈ సమాజంలో అత్యున్నతమైన గౌరవం దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. జిల్లేల చిన్నారెడ్డి అన్నారు. చిట్యాల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో సిల్వర్ జూబ్లీ వేడుకలకు శనివారం ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ 1999 సంవత్సరంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సీఎం నారా చంద్రబాబునాయుడు చిట్యాల గ్రామానికి రావడం, ఆ గ్రామంలో అన్ని కులాల కమిటీ హాళ్లకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు.చిట్యాల గ్రామంలో ఉన్న నాయకుల కోరిక మేరకు ఒక బీసీ రెసిడెన్షియల్ స్కూల్ పెట్టాలని కోరడం జరిగిందని,వారి కోరిక స్కూల్ మంజూరు అయ్యిందని గుర్తు చేశారు2004 సంవత్సరం ముందు అప్పటి మంత్రి నాగం జనార్దన్ రెడ్డి చిట్యాల చివర పెద్దమందడి రోడ్డుకు వెంకట్రావు తనా సొంత భూమి ఐదు ఎకరాలు స్కూల్ నిర్మాణానికి ఇవ్వడం జరిగిందన్నారు. అక్కడ విద్యార్థులు, తల్లిదండ్రుల రాకపోకలకు గాని ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటారని గ్రహించి వనపర్తి టు మహబూబ్నగర్ వెళ్లే దారిలో ప్రభుత్వ భూమిని సేకరించి స్కూల్ నిర్మాణం చేసి చక్కటి భవనం అందించడానికి చాలా కృషి చేశానని అన్నారు. స్కూల్లో 24 సంవత్సరాల పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఈ వేడుకలు నిర్వహించడం శుభ పరిణామం అని వాళ్లను అభినందించారు. స్కూల్ ఎప్పటికీ మార్కులలో మొదటి స్థానంలో ఉంటుందని, కావున స్కూల్లో సీటు సంపాదించడానికి విద్యార్థులు పోటీ పడుతున్నారని స్కూల్ గొప్పతనాన్ని గుర్తు చేశారు. పాఠశాలకు కావాల్సిన రోడ్డు విస్తీర్ణం, స్కూల్ వెనకాల ఉన్న గవర్నమెంట్ భూమిని గ్రౌండ్ గా మార్చి విద్యార్థులు క్రీడల్లో రాణించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పూర్వ విద్యార్థులు చిన్నారెడ్డిని శాలువతోసన్మానించి, జ్ఞాపికాను అందజేశారు. పూర్వ విద్యార్థులు స్కూలుకు సంబంధించిన కొత్త వెబ్సైట్ ను చిన్నారెడ్డితో ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, స్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో బాలాజీ తాపీ మేస్త్రి నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**కడ్తాల్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఈ రోజు బాలాజీ తాపీ మేస్త్రి నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా, నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కాలే శ్రీరాములు, ఉపాధ్యక్షుడు సిద్దిగారి మహేష్, సంఘం సీనియర్ సభ్యులు బాల్ రాజ్, గౌరవ అధ్యక్షులు పోతగళ్ల రాములు, ప్రధాన కార్యదర్శి కాళ్ళ సురేష్, కార్యదర్శి కంబలపల్లి రాములు, సంయుక్త కార్యదర్శి పోతగళ్ల కృష్ణ, కోశాధికారి కంబాలపల్లి నరసింహలను తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు మరియు జాతీయ బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సభ్యులు, తాపీ మేస్త్రి సంఘం యొక్క పలు సమస్యలను ఎర్రోళ్ల రాఘవేందర్ దృష్టికి తీసుకురాగా, తాపీ మేస్త్రి సంఘానికి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రతి నిత్యం పోరాటం చేస్తామని, సంఘం భవన నిర్మాణానికి 50 బస్తాల సిమెంటును అందజేస్తామని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గం కలిసికట్టుగా పనిచేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువకులు శేఖర్ నేత, తాపీ మెస్త్రి సభ్యులు మంకీ జంగయ్య, రాములు, పారెష్, వీరేష్, నరసింహ, శేఖర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# యాచారం నూతన సీఐగా నరసింహారావు




**ఇబ్రహీంపట్నం ,నవంబర్ 02 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** యాచారం పోలీస్ స్టేషన్ కు నూతన సిఐగా ఏ నరసింహారావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న శంకర్ కుమార్ బదిలీపై మహేశ్వరం వెళ్లారు. అతని స్థానంలో మహేశ్వరం ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వహిస్తున్న నరసింహారావు బదిలీపై యాచారం సీఐగా నియమితులయ్యారు.

# తెలంగాణలో సదర్ సమ్మేళనం రాష్ట్ర పండుగగా ప్రకటించిన ప్రభుత్వం


GOVERNEMNT OF TELANGANA
ABSTRACT
STATE FUNCTIONS – Declaration of Sadar Sammelan as State Festival in the State of Telangana – Orders – Issued.
GENERAL ADMINISTRATION (POLL.B) DEPARTMENT
G.O.Rt.No.1459 Dated:- 01.11.2024
Read the following:
1. From Sri. M. Anil Kumar Yadav, MP (RS), Representation Dt: Nil.
2. G.O.Rt.No.317, Youth Advancement Tourism & Culture (CA) Dept., dt:30.10.2024
ORDER:
Government hereby declare that Sadar Sammelan be celebrated as a State Festival.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
CHIEF SECRETARY TO GOVERNMENT
To
The Prl.Secretary to Govt., Youth Advancement Tourism and Culture Department, Telangana Secretariat, Hyderabad.
The Commissioner, Greater Hyderabad Municipal Corporation, Hyderabad.
All the District Collectors in Telangana State.
The Director, Department of Language & Culture, Hyderabad.
The Commissioner, I & PR, Telangana State, Hyderabad.
Copy to:
The Director General of Police, TG, Hyderabad.
The Secretary to Governor, Raj Bhavan, Hyderabad.
The P.S to Prl. Secretary to Hon'ble CM, TG, Hyderabad.
The P.S. to Hon'ble Minister, YAT&C Department.
The P.S. to C.S / P.S to Prl. Secy (Poll.)/P.S to Jt. Secy (Proto.), Telangana Secretariat, Hyd.
SF / SC.
// FORWARDED :: BY ORDER //
SECTION OFFICER

**హైదరాబాద్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఏటా సదర్ ఉత్సవాలు అధికారికంగా నిర్వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్, కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు.

# హైదరాబాద్‌లో కొత్త స్కైవాక్



**హైదరాబాద్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ వద్ద కొత్తగా స్కైవాక్ నిర్మించబోతుందని తెలుస్తోంది. ఈ మెట్రో స్టేషన్ మెట్రో జంక్షన్ కావడంతో అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఫ్లైఓవర్ కారణంగా ప్రయాణికులు స్టేషన్ నుండి కిందకి వచ్చి రోడ్డు దాటాల్సి ఉంటుంది. అధిక రద్దీ ప్రాంతం కావడంతో ప్రయాణికుల సౌకర్యార్థం స్కైవాక్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.


# నన్నూరి నర్సిరెడ్డికి ఘన సన్మానం





**హైదరాబాద్ 2, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సిఫారసుపై తెలంగాణ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సభ్యత్వం లభించింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సేవ చేయడానికి ఈ అవకాశం లభించడం పట్ల నన్నూరి నర్సిరెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ, చంద్రబాబునాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నన్నూరి నర్సిరెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఆయనకు గజమాలను మరియు శాలువాల తో సత్కరించి ప్రత్యేక గౌరవం అందించారు. ఈ సన్మాన కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ యాది లాల్, తెలంగాణ రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి కండె సత్యం , సీనియర్ నాయకులు అర్థం నర్సింహా, ఎన్‌టి పంచాక్షరి, గాజుల పద్మనాభం తదితర నాయకులు హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు.నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ, "తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో సభ్యుడిగా సేవ చేసే అరుదైన అవకాశం లభించినందుకు గర్వంగా ఉంది. చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాను. స్వామివారి సేవలో ఎప్పటికీ ఉండగల దీవెనలు ఎప్పటికీ మర్చిపోను," అని అన్నారు.

## రావిచెడ్ లో కాంగ్రెస్ కార్యకర్త మృతి



**కడ్తాల్ 2, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల పరిధిలోని రావిచెడ్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. రావిచెడ్ కు చెందిన కదిర్ (38) శుక్రవారం రాత్రి భోజనం చేసి ఇంట్లో నిద్రిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం వరకు డోర్ తీయక పోవడంతో కుటుంబ సభ్యులు డోర్ పగులగొట్టి చూడగా అప్పటికే కదిర్ మృతి చెంది వున్నాడు. గుండెపోటుతో మృతి చెంది ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉన్న ఖదీర్ మృతితో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. ఖదీర్ మృతదేహానికి డిసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మాజీ సర్పంచి విఠలయ్య గౌడ్, డాక్టర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు నివాళి అర్పించారు.

## వెల్దండలో సమగ్ర ఇంటింటి సర్వే



**వెల్దండ, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఇంటింటికి తిరిగి జరుపుతున్నారు. హౌస్ లైనింగ్ సర్వే ప్రక్రియలో 150 ఇళ్లకు సర్వే నిర్వహించారు. ఇంటింటి సర్వేలో ప్రతి ఇంట్లో ఎవరెవరు ఉన్నారో అన్ని వివరాలు శునంగా తెలుసుకొని రిపోర్ట్ ఇస్తారు. వెల్దండ గ్రామ కార్యదర్శి గిరి వివరాల్లో చెబుతూ, సర్వే వేగవంతం చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదగాపూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి



**వనపర్తి నవంబర్ 2 (నీలగిరి ఎక్సప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దీపావళి పండుగ సందర్భంగా వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలంలోని చిన్న మందడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సూరచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసి పూల బొకేలు అందజేసే దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు

**హైదరాబాద్ 2, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. ఇకపై ఓఆర్ఆర్ లోకి ప్రవేశించే ప్రతి వాహనదారుని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయనున్నారు. ఓఆర్ఆర్ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ప్రత్యేక చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి వాహనదారుల్ని పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే ఓఆర్ఆర్లో చోటు చేసుకున్న ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు యాక్సిడెంట్ అనాలసిస్ ప్రివెన్షన్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. అనేకమంది డ్రైవర్లు వాహనాలు వేగంగా నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటివాటితో ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ టెస్టుల ద్వారా అలాంటి డ్రైవింగ్ ను తగ్గించాలనే లక్ష్యంతో పోలీసులు ముందుకు వచ్చారు. తదుపరి సమాచారం కోసం వాహనదారులు పోలీసుల సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**గద్వాల, 2, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గద్వాల నియోజకవర్గం పరిధిలోని ధారూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనుందని గద్వాల ఏడీఈ రమేష్ బాబు, ధారూర్ ఏఈ అనిల్ కుమార్ లు తెలిపారు. ఈ అంతరాయం ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సరఫరాలో అంతరాయానికి చింతించవద్దని, విద్యుత్ ఉండని సమయాన్ని గమనించాలని సూచించారు. సబ్ స్టేషన్ పరిధిలోని ధారూర్ టౌన్, జాంపల్లి, బూరెడిపల్లి, దోర్నాల, కపల్‌కుంట గ్రామాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

# హోంగార్డ్స్ అధికారులు కూడ పోలీస్ డిపార్ట్మెంట్ లో భాగమే.






**-జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐపిఎస్.**

**వికారాబాద్ , నవంబర్ 02 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ) :**
వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి,ఐపిఎస్ ఈ రోజు జిల్లా హోం గార్డ్స్ అధికారులతో దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా హోంగార్డ్స్ అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డ్స్ అధికారులు కూడ పోలీస్ కుటుంబం లో భాగమే. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ,క్రమశిక్షణతో మెలగాలని, తమ పనిచేసే చోట్లలో అంకిత భావం తో పని చేయాలనీ,పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేసే ప్రతి అధికారి పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు కలసికట్టుగా, సమన్వయం తో కలసి పని చేసినప్పుడే జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వస్తుంది.ఎవరు కూడ జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు చెడు పేరు వచ్చే విధంగా ప్రవర్తించ వద్దు. హోంగార్డ్స్ అధికారులు తెలిపిన సమస్యలు తన (జిల్లా ఎస్పీ) పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తాం, ఉన్నత అధికారులు, ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను కూడ వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి మరియు ప్రభత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది అని హోంగార్డ్స్ అధికారుల సమస్యల పైన ఎస్పీ గారు సానుకూలంగా స్పందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో హోంగార్డ్స్ అధికారులు తమ సమస్యలకు సమబంధించిన మెమోరాండంను జిల్లా ఎస్పీ గారికి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఐ డేవిడ్, జిల్లా హోంగార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్ పాషా,జిల్లా లోని హోంగార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో వంగూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగల అరెస్టు

**వంగూర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల పలు దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ మరియు కల్వకుర్తి డిఎస్పి ఆదేశాల మేరకు పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సెర్చ్ లో భాగంగా తెల్లవారుజామున శ్రీశైలం ఎక్స్ రోడ్ వద్ద తాంద్ర దాబా దగ్గర వాహనాలను చెక్ చేస్తుండగా, TS07KE9436 నంబర్ ఉన్న ఎర్టిగా కారు పోలీసుల దృష్టికి వచ్చింది. కారును ఆపి చెక్ చేసినప్పుడు, అందులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. వారి దగ్గర దొంగతనాలకు ఉపయోగించే ఇనుపరాడ్లు, స్క్రూ డ్రైవర్లు ఉండటం గమనించిన పోలీసులు, వారిని అదుపులోకి తీసుకుని వెల్దండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**దొంగతనాలకు పాల్పడిన నిందితులు:**

1.గోడల మాణిక్యం మనీ – వృత్తి: వెల్డింగ్ వర్క్, కులం: ముదిరాజ్, నివాసం: మెహిదీపట్నం.

2.చింత బాలరాజ్ బాలు – వృత్తి: లేబర్, కులం: ఎస్.సి. మాల, నివాసం: తుమ్మన్‌పెట్ గ్రామం, ప్రస్తుత నివాసం: సంగారెడ్డి.



**దొంగతనాలు మరియు స్వీకరించిన లాభాలు:**
ఈ ఇద్దరూ తమపై పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డామని ఒప్పుకున్నారు. ఇంతకు ముందు వంగూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో దొంగతనానికి పాల్పడి, నగదు మరియు బంగారం ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. అలాగే, కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో లింగస్వామి పెళ్లి ఇంటిని టార్గెట్ చేసి దొంగతనాలు జరిపినట్లు ఒప్పుకున్నారు.

**పోలీసులు రికవర్ చేసిన వస్తువులు:**
గోల్డ్: 900 గ్రాములు
సిల్వర్ ఆభరణాలు: 1.2 కేజీలు
నగదు: 50,000 రూపాయలు
ఎర్టిగా కారు TS07KE9436
ఒండు సెల్‌ఫోన్లు, ఇనుపరాడ్లు, స్క్రూ డ్రైవర్లు
మొత్తం విలువ: 9.35 లక్షలు

**తదుపరి చర్యలు:**
నిందితులను పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, గోడల మాణిక్యం మరియు చింత బాలరాజ్‌ను రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు మైనర్లను జువైనల్ హోమ్‌కు పంపించారు.పోలీసు అధికారుల ప్రదర్శనకు ప్రశంసలు:ఈ ఆపరేషన్ విజయవంతం కావడంలో వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ పి. మహేందర్, ఎస్ఐ సి. కురుమూర్తి, మరియు కానిస్టేబుళ్లు ఆంజనేయులు, హరి, రాంబాబు, యాదగిరి, కిషోర్ రెడ్డి, డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. వారి కృషిని గుర్తించిన జిల్లా ఎస్పీ, వీరిని రివార్డుతో సత్కరించనున్నట్లు ప్రకటించారు.

# నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**-అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చిన్న తరహా పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు**

**-ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**వనపర్తి సెప్టెంబర్ 2 (నీలగిరి ఎక్సప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని, ఈ క్రమంలోనే చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు, ప్రైవేటు పరిశ్రమంలో ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవగాహన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు శనివారం వనపర్తి పట్టణంలోని RG గార్డెన్లో ఏర్పాటు చేసిన చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు మరియు ఉపాధి అవకాశాల ఏర్పాటు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారుఉన్నత విద్య, సాంకేతిక విద్యలలో ఎంతో ప్రావీణ్యం ఉండి, సరైన ప్రోత్సాహం లేక వెనకబడి పోయే నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి, చిన్న మధ్యతరః పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు సంబంధిత బ్యాంకర్లు సానుకూలంగా ఉన్నారని వారు కల్పించే ఈ అవకాశాన్ని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారువనపర్తి నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన యువతి యువకులు గ్రామాల్లోని అందరికీ అవగాహన కల్పించాలని అవసరమైతే మరో వారం రోజుల్లో మరో కార్యక్రమం నిర్వహించుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారుతెలంగాణ చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో వనపర్తి నియోజకవర్గం ముందుండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు కార్యక్రమంలో DCCB చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కార్యక్రమానిర్వాహకులు అవార్డు ఏజెన్సీ సభ్యులు,పారిశ్రామికవేత్తలు, పలు బ్యాంకుల మేనేజర్లు, చీఫ్ మేనేజర్లు, అధికారులు వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మున్సిపల్ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు విభూతి నారాయణ బ్రహ్మం చారి లక్ష్మీ రవి యాదవ్ సుమిత్ర యాదగిరి టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు



వెంకటేష్ ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్ రేవల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామచందర్ గోపాల్పేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ రఘు యాదవ్ ఈ శ్రీనివాసులు అస్లాం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.